www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 10 ఫిబ్రవరి 2024




బహుళ జాతి సంస్థకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: 24/7 ఏఐ బహుళజాతి సంస్థ ఈనెల 6, 7తేదీల్లో విజయం సైన్స్ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణం ఎంపిక తుది జాబితా శుక్రవారం విడుదల చేశారు. విజయం కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న 26మంది విద్యార్థులు ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్, గ్రూప్ డిస్కస్, ఆపరేషన్ రౌండ్, హెచ్ఆర్ రౌండు ప్రక్రియల ద్వారా నిర్వహించిన ఈ నియామకాల్లో తమ కళాశాలకు చెందిన 26మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. వీరందరికీ రూ.2.24లక్షల వార్షిక ఆదాయం అందుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలజ మూర్తి అధ్యాపక బృందం అభినందించారు.

కార్మిక హక్కులు కాపాడాలి

- సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నిర్బంధిత కార్మికుల హక్కులను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు న్యాయ సధన్ భవనం నందు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బంధించబడ్డ కార్మికుల హక్కులను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని 13మండల న్యాయ సేవ అధికార సంస్థ నందు ఈ ప్రత్యేకమైన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు, వివిధ స్వచ్ఛంద సంస్థ ఎన్‌జిఓ ధనశేఖర్, శేషాద్రి, చెంగయ్య, కోదండపాని, ముని కృష్ణ, భూపతి, మణి తదితరులు పాల్గొన్నారు.

డెవలప్మెంట్ సొసైటీ సేవలు అభినందనీయం

చిత్తూరు స్మార్ట్ సిటీ సేవలు అభినందనీయం అని సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభ గ్రాండ్ ఇన్‌లో చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయమూర్తి కరుణ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యులందరికీ ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సొంత లాభం కాకుండా నగర ప్రజల కోసం అడిగే తొమ్మిది అంశాలు చట్టబద్ధంగా, న్యాయంగా ప్రజలందరికీ కావాల్సిందే అన్నారు. నీళ్లు, విశాలమైన రోడ్లు ప్రజలకు, ప్రభుత్వాలు సమకూర్చాల్సిన ప్రాథమిక హక్కులు అని, అలాగే యూనివర్సిటీ మాత్రం మన స్థానిక కేంద్ర నాయకులు, కలెక్టర్ ద్వారా ఢిల్లీ లోని యూజీసీకి వెళ్లి సాధించుకోవాలన్నారు. ఈ సొసైటీలో ఎక్కువమంది రిటైర్ అయిన వారి కష్టపడే తత్వాన్ని చూస్తుంటే, నాకు కూడా ఇందులో సభ్యత్వం తీసుకోవాలని ఉత్సాహంగా ఉందన్నారు. సొసైటీకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన్నారు. సొసైటి ప్రెసిడెంట్ తాండవ మూర్తి మాట్లాడుతూ నగర సమస్యలు తీరేంతవరకు సొసైటీ బృందం పోరాడుతూనే ఉంటుందన్నారు. అలాగే చిత్తూరు ప్రజల కొరకు "పరిష్కార వేదికని" కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రజా సమస్యలను తమ దృష్టికి తెస్తే అధికారుల దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు, కార్యక్రమంలో కార్యదర్శి శివకుమార్, సత్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లికార్జున రావు, కుమ్మరేషన్, ఆరని కవిత, శ్రీదేవి, సింగ్, వరదరాజులు, సాదిక్, మునీర్, నాగేంద్ర, పాల్గొన్నారు.

టిడ్కో.. ఇంకెన్నాళ్లో..!

- మౌలిక వసతుల కల్పనలో ఆలస్యం
- నిరాశలో లబ్ధిదారులు



పూనేపల్లి వద్ద నిర్మాణం అవుతున్న టిడ్కో ఇండ్లు



టిడ్కో ఇండ్ల నిర్మాణాల పనులు పరిశీలిస్తున్న నగర కమిషనర్ (ఫైల్)



టిడ్కో ఇండ్లు ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. వచ్చే నెల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఎన్నికల ఫలితాల తరువాతే టిడ్కో ఇండ్లకు మోక్షం కలిగేలా ఉంది. దాదాపు ఏడేళ్లకు పైగా సొంత ఇంటి కోసం లబ్ధిదారులు కళ్లలో ఒత్తులేసుకొని ఎదురుచూస్తున్నారు. అదిగో.. ఇదిగో అంటూ అధికార పార్టీ టిడ్కో ఇండ్లు పూర్తి చేశాం. గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్ధిదార్లను ఊరిస్తూనే ఐదేళ్ళు గడిపేసింది.

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్

వైసీపీ తమ ప్రభుత్వ హయంలోనే టిడ్కో ఇండ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామని గొప్పలు చెప్పుకున్నా.. రోడ్లు, వీధిలైట్లు, తాగునీరు, మురికి కాలువల నిర్మాణం వంటి మౌళిక వసతుల కల్పన ఆలస్యం చేయడంతో టిడ్కో ఇండ్ల కోసం బ్యాంకుల్లో డబ్బులు డిపాజిట్ చేసిన లబ్ధిదార్ల సొంత ఇంటి కళ నేరవేరక ఎదురు చూపులు తప్పడం లేదు. డబుల్ బెడ్ రూం ఇంటి కోసం ఒక్కో లబ్ధిదారుడి వద్ద నుండి రూ.లక్ష డిపాజిట్ చేయించారు. బ్యాంకు నుండీ రూ.3.65లక్షలు తీసుకున్న ఋణాన్ని విడతల వారిగా చెల్లించాల్సింటుంది. ఇంటి నిర్మాణం కోసం డిపాజిట్ చెల్లించిన లబ్ధిదారుడి సొంత ఇంటి కళ నెరవేరకపోగా బ్యాంకు నుండి తీసుకున్న ఋణాన్ని తిరిగీ చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు.

టిడ్కో ఇండ్లు పట్టణాల్లో నివసించే పేదలకు అపార్టుమెంట్ నిర్మించేలా గత టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. అప్పటి ఉమ్మడి జిల్లా కేంద్రమైన చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో టిడ్కో ఇండ్ల నిర్మాణం కోసం ముందుకు వచ్చిన లబ్ధిదారులకు నగర పాలక సంస్థ పరిధిలోని పెనుమూరు రోడ్డు సమీపంలోని పూనేపల్లి వద్ద 300చదరపు అడుగులు ఇళ్లు 2,256, 365 చదరపు అడుగుల గహాలు 240, 430 చదరపు అడుగుల గృహాలు 336మొత్తం 2,832 గృహాలను నిర్మించారు. ఏడేళ్ళ క్రింతం శంఖుస్థాపన చేసినా 2,832 టిడ్కో ఇండ్లు నేటికి పూర్తి చేసిన్నట్లు టిడ్కో కన్సల్టెన్సీ చెబుతున్నా మౌళిక వసతుల కల్పనలో అలసత్వం కనిపిస్తోంది. ఏడాది క్రితమే పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే నిధుల కొరత కారణంగా మౌళిక వసతుల కల్పిన ఆలస్యమౌతున్నట్లు టిడ్కో కన్సల్టెన్సీ ప్రతినిధులు చెబుతున్నారు. పూనేపల్లి వద్ద నిర్మిణం చేస్తున్న టిడ్కో అపార్టుమెంట్ గృహాలకు ఎలక్ట్రికల్, శానిటేషన్, రోడ్ల నిర్మాణం, మురికినీటి కాలువల నిర్మాణం పనులు అసంపూర్తిగానే ఉన్నాయి.

సన్నగిల్లుతున్న ఆశలు

టిడ్కో ఇండ్ల నిర్మాణం ఆలస్యమయ్యే కొద్ది లబ్ధిదార్లులో సొంత ఇంటి కళ ఆశాలు సన్నగిల్లుతున్నాయనే చెప్పాలి. అనేక మంది తమ పేరు మీదు టిడ్కో ఇంటి నిర్మాణం జరుగుతోందన్న విషయాన్నే మరచిపోయారు. ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు నుండీ ఋణం తీసుకున్నాంటూ నోటీసులతో తడుముకుంటున్నారు. రూ.లక్ష డిపాజిట్ చేశాం. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇస్తామన్నారు. ఏడేళ్ళు గడచిపోయింది అతిగతి లేదు. ఎప్పటికి పూర్తి చేస్తారో.. అనే గంధరగోళం లబ్ధిదార్లలో నెలకొంది. మరో వైపు పూనే పల్లి వద్ద నిర్మిస్తున్న టిడ్కో ఇండ్లకు రంగులు వేసినా మౌళిక వసతుల కల్పన పూరి చేసేందుకు మరో ఆరు నెలలకు పైగా పట్టే అవకాశం ఉన్నట్లు టిడ్కో కన్సెల్టెన్సీ చెబుతోంది. ఏది ఏమైనప్పటికీ టిడ్కో లబ్ధిదార్లు ఇంటి యజమానులు కావాలంటే మరో ఆరు నెలలు ఆగాల్సిందే.. మొదట్లో పూనే పల్లి వద్ద ఇండ్ల నిర్మాణాలపై ఆసక్తి చూపిన లబ్ధిదార్లకు నేడు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. టిడ్కో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరగా అందిచాలని లబ్ధిదార్లు కోరుతున్నారు.

ఉపాధి కల్పనకు సీడాప్ కృషి: డీఆర్‌డీఏ పీడీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నిరుద్యోగ యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో ఉపాధి కల్పించే దిశగా సీడాప్-డిఆర్‌డిఏ ప్రయత్నాలు చేపట్టినట్లు పథక సందాలకులు డి.యం.కె. తులసి తెలిపారు. ఇందులో భాగంగా బెంగళూరుకు చెందిన ప్రముఖ శిక్షణ సంస్థ నవగురుకుల్‌తో కలిసి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన 50మంది నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ కోడింగ్‌కోర్స్‌లో శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు చేపట్టినట్టు అమె తెలిపారు. పదవతరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్నవారు ఈ శిక్షణకు అర్హులన్నారు. 17 నుండి 27సం.ల వయస్సు ఉన్నవారికి ఈ శిక్షణ పొందడానికి అర్థులుగా పేర్కొన్నారు. ఏడాధి పాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు నవ గురుకుల్ సంస్థ వారు పూర్తి వసతి, భోజన సదుపాయలు కల్పిస్తారని వివరించారు. శిక్షణ కొరకు అభ్యర్థులు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. నవగురుకుల్‌కు చెందిన బెంగళూరు క్యాంపస్‌లో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నవగురుకుల్ సంస్థ వారు నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారు మాత్రమే ఈ ఉచిత శిక్షణకు అర్హత పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ శిక్షణ అనంతరం రూ.20వేలు వేతనంతో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో వందశాతం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 9963561755, 9160912690, 8015492433 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న జెసీ శ్రీనివాసులు

గృహ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి: జెసీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గృహాల రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేయాలని, కుల గణన పూర్తి చేయాలని, ఈనెల 15న చిత్తూరులో జరగనున్న జాబ్ మేళాకు క్షేత్రస్థాయిలో ప్రాచుర్యం కల్పించాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రొఫార్మాలను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆర్డీవోలు, తహశీల్దారులు, ఎంపీడీవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జెసి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న గృహాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమం గురించి ప్రశ్నించారు. ఈనెల 12తో కులగణన పూర్తికానున్నదని జిల్లాలో ఇప్పటివరకు 92శాతం పూర్తైందన్నారు. ఈనెల 15న చిత్తూరులోని విజ్ఞాన సుధా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారని, పలు కంపెనీలకు సంబంధించి ఆరువేల పోస్టుల భర్తీకి సంబంధించి ఈ కార్యక్రమం జరగనుండగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ పంపిన ప్రొఫార్మాలను సమాచారం పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రిటర్నింగ్ అధికారులు అన్నీ పోలింగ్ స్టేషన్లను పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈనెల 12 నుంచి శిక్షణ ఉంటుందని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శిక్షణలో పాల్గొనాల్సి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ పుల్లయ్య, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖరరెడ్డి, డిపిఓ లక్ష్మి, డిపిఆర్ షణ్ముగ రామ్, పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్, డీసీ ఆరోగ్యశ్రీ డాక్టర్ సుదర్శన్, ఎన్నికల డిటి త్యాగరాజు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్లెట్‌లు మింగిస్తున్న డీఎంహెచ్‌వో

నులిపురుగును నులిమేద్దాం: డీఎంహెచ్‌వో

- జిల్లాలో 3,63,556మందికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పిల్లలలో నులిపురుగుల ఉండడం వల్ల వారిలో రక్తహీనత, నీరసంగా ఉండడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి దేవి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రవేటు పాఠశాలలో జిల్లా విద్య శాఖ ఏడి విజయేంద్రరావుతో కలసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల ఉండడం వల్ల వారు రక్తహీనత, నీరసంగా ఉండడంతో పాటు తరుచుగా అనారోగ్యా బారిన పడడం జరుగుతుందని, అందుకోసం ప్రతి సంవత్సరం 1నుండి 19సంవత్సరాల లోపు పిల్లలు అందరు అల్బెండజోల్ మాత్రలు మింగాలన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేకమైన వైద్య సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2420అంగన్వాడీ కేంద్రాలు, 2680 ప్రభుత్వ ప్రాథమిక, హైస్కూల్‌లు, 137ప్రభుత్వ, ప్రవేటు కళాశాలలలోని 3,63,556 మంది పిల్లలకు, సిబ్బంది అందరూ ఈ మాత్రలు మింగించడం జరుగుతోందన్నారు. శుక్రవారం వేసుకొని వారికి ఈ నెల 16న వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ఎంఈవో సెల్వరాజ్, వైద్య అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జీడీ నెల్లూరు ఆర్‌వోగా వెంకటశివ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: డిప్యూటీ కలెక్టర్ విధులతో పాటు జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వెంకట శివ బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంద్యాల జిల్లా నుంచి బదిలీపై చిత్తూరు జిల్లాకు వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన భవాని జిల్లాలోని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారిగా బదిలీ అయ్యారు.




ఆర్‌వో వెంకట శివ

కాణిపాకంలో ఉభయదారుల ధర్నా

- ఛైర్మన్ రాజీనామా చెయ్యాలని డిమాండ్
- ఈఓను బదిలీ చెయ్యాలంటూ నినాదాలు

ప్రజాశక్తి-ఐరాల: కాణిపాకం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కార్యాలయం ఎదుట కాణిపాకం ఉభయదారులు శుక్రవారం ధర్నా చేపట్టారు. కాణిపాకం కార్యక్రమాల్లో ఉభయదార్లకి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ ఆలయ ఈవో, ఛైర్మన్‌పై మండిపడ్డారు. గురువారం ఆలయ ఛైర్మన్, ఈవో చేతుల మీదుగా కాణిపాకం చరిత్ర గ్రంథమును సీఎం జగన్ దగ్గర ఆవిష్కరించడంతో వారు భగ్గుమన్నారు. ఆ గ్రంథంలో ఉభయదారుల ప్రస్థానం లేదని ఆరోపించారు. కాణిపాకం ఇంత అభివృద్ధి చెందిందంటే తమ కృషి ఉందని, అయితే ఉభయదారుల ఉనికి లేకుండా చేసేందుకు ఈవో, ఛైర్మన్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఛైర్మన్, ఈవో క్షమాపణ చెప్పి, ఈవోను వెంటనే బదిలీ చేయాలని, ఛైర్మన్ రాజీనామా చెయ్యాలని నిరసనకు దిగారు. అప్పటికి వరకూ ధర్నా విరమించబోమని భీష్మించి కూర్చున్నారు. ధర్నాలో సర్పంచ్ శాంతి, సాగర్‌రెడ్డి, చిన్నారెడ్డి, రవినాయుడు, పరిసర గ్రామాల ఉబేదారులు పాల్గొన్నారు.



ఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉభయదారులు

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత: మేయర్


- మహిళలకు రూ.18.86కోట్ల ఆసరా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సీఎం వైఎస్ జగన్ పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతి సంక్షేమ పథకంలోనూ వారికి అగ్రతాంబూలం వేశారని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో శుక్రవారం ఘనంగా జరిగింది. మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, నగర కమిషనర్ డా.జె.అరుణ ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్ రెడ్డి, మెప్మా పీడీ రాధమ్మ కార్యక్రమానికి హాజరయ్యారు. కమిషనర్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 2,071 స్వయం సహాయ సంఘాలకు సంబంధించి రూ.18.86 కోట్ల వైయస్సార్ ఆసరా నిధులు విడుదలైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా మెగా చెక్కును మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు, సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న కమిషనర్, మేయర్, విజయానందరెడ్డి

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మహిళా సంఘాలకు ఆసరా చెక్కును మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి-సోమల, సదుం: మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా మండలంలోని 908 సంఘాలలోని 7706మంది మహిళ సభ్యులకు రూ.7కోట్లు నాలుగవ విడత ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని ఇందుకోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి మహిళల రుణమాఫీ క్రింద ఇప్పటివరకు మండలంలో నాలుగు విడతలకు గానూ రూ.21కోట్ల నిధులను ఆసరా కింద మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మండలంలోని నంజంపేట గ్రామానికి చెందిన శారద అనే మహిళకు సీఎం సహాయ నిధి నుండి రూ.ఐదు లక్షల చెక్కును, సోమల హరిజనవాడకు చెందిన శ్రీకాంత్‌కు రూ.1.5లక్షల చెక్కును, కందూరు గ్రామానికి చెందిన లోకేష్‌కు రూ.50వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ షన్మోహన్, జిల్లాస్థాయి, నియోజకవర్గ మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కి అంతరాయం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల పరిధిలో చెన్నై టు బెంగళూరు హైవే రోడ్డు పరిధిలోని విద్యుత్ లైన్ మరమత్తుల కారణంగా విద్యుత్ వినియోగదారులకు శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్న ఏఈ హెమచంద్రుడు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పలమనేరులో..

చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి పనుల్లో భాగంగా విద్యుత్ తీగల మరమ్మతులు చేపడుతున్నట్లు విద్యుత్ ఏడీ చిన్నబ్బ ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో శనివారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంటల వరకూ విద్యుత్‌కి అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని ఆరిమానిపెంట, గెర్నెపల్లి, బండాకొత్తూరు గ్రామాలకు చెందిన డేవిడ్, శంకర్, చెంపనాయక్‌లు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైసిపి, టిడిపి నేతలు వేరు వేరుగా వారికి నివాళులర్పించారు. ఇరు పార్టీ నుంచి తక్షణ సాయంగా రూ.10వేల చొప్పున మృతుల కుటుంబాలకు అందజేశారు.

నేర నియంత్రణకు సహకరించండి: ఎస్‌ఐ

ప్రజాశక్తి-సోమల: నేర నియంత్రణకు ప్రజలందరూ సహకరించాలని ఎస్‌ఐ వెంకటనరసింహులు కోరారు. శుక్రవారం మండలంలోని నంజంపేట, ఇరికిపెంట గ్రామాలలో ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలు, సైబర్‌నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

'ప్రభుత్వానికి ప్రజలకు వారధులే వలంటీర్లు'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాంటివారు వాలంటరీలని ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాలంటరీలతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో వలంటీర్లను తీసుకొచ్చి నేరుగా పథకాలను అందజేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి సోమశేఖర్, నాయకులు శిరీష్‌రెడ్డి, సోమశేఖర్, దత్తురెడ్డి, సర్దార్, సుబ్రమణ్యం, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించే పౌరులుగా ఎదగాలి: ఎస్‌ఐ

ప్రజాశక్తి-శాంతిపురం: ప్రతి విద్యార్థి కష్టపడి చదివి దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని రాళ్ళబుదుగురు ఎస్‌ఐ సుమన్ అన్నారు. శుక్రవారం స్థానిక పరమహంస యోగానంద విద్యాలయ పాఠశాలలో జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదో తరగతి పూర్తి చేసుకున్న తర్వాత కళాశాల వాతావరణంలో అడుగుపెట్టి చుట్టూ ఉన్న రంగుల ప్రపంచాన్ని చూసి మోసపోకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

'టీడీపీతోనే మహిళా సాధికారత'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పూతలపట్టు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కూర్మాయిపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయులు జనార్దన్‌గౌడ్, జయచంద్రనాయుడు, మహేంద్ర, వంశీచౌదరి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

ప్రజాశక్తి-శాంతిపురం: సింగల్ విండోలో ఓటు హక్కు కలిగిన రైతులందరూ కొత్త ఓటర్ కార్డు పొందేందుకు సంబంధించిన పత్రాలను ఇవ్వాలని సింగల్ విండో చైర్మన్ మునిరత్నం గౌడ్, సీఈవో శివారెడ్డి, మేనేజర్ గణేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. సొసైటీలో ఖాతా ఉండి షేర్ ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంటుందన్నారు. ఓటు హక్కు ఉన్న వారందరూ ఆధార్ కార్డ్, రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఫోన్ నెంబరు, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ లేదా వన్ బి అడంగల్ కాపీలు జిరాక్స్ ప్రతులను ఈ నెల 12వ తేదీ లోపు సింగిల్ విండో కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

విద్యార్థులు అభ్యసనపై ధ్యాస ఉంచాలి: ఎంఈవో

ప్రజాశక్తి-బంగారుపాళ్యం:

విద్యార్థులు అభ్యసనపై ధ్యాస ఉంచాలని ఎంఈవో నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కోలావారి ఊరు ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం, అక్షరాలు రాయడం నేర్చుకోవాలని అందువల్ల అభ్యాసన కార్యక్రమం సులభతలమవుతుందన్నారు. అనంతరం విద్యార్థుల చేత అక్షరాలను గుర్తించడం ఎలా అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నాయకుడిని కలిసిన కార్యకర్తలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ:

బియన్ కండ్రిగ మండలం, నీర్పాకోట గ్రామ పంచాయతీ నుండి 20 మంది వైసీపీ కార్యకర్తలు వైసీపీ సీనియర్ నాయకులు జొన్నల గోపాల్ రెడ్డిని కలిసి వారికి ఎదురైన అన్యాయం, సమస్యలు గురించి విన్నవించుకున్నారు. పది సంవత్సరాల పైగా పార్టీకి రేయింబవళ్లు కష్టపడినా తగిన గుర్తింపు లేదన్నారు. స్పంది ంచిన గోపాల్ రెడ్డి మండలంలో అందరి కార్యకర్తల సమ స్యలు పెద్దలతో మాట్లాడి పరిష్కరిస్తామని, 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

వెండి కవచం విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :

బహదూర్ పేట నల్లగంగమ్మ ఆలయానికి అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు వాస్తవ్యులు తోట రజనీ కాంత్ దంపతులు వారి తల్లి దండ్రులు తోట విజయరాం, సరోజమ్మ జ్ఞాపకార్థం శుక్రవారం రూ.25 వేలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని ఆలయ చైర్మన్ కంటా రమేష్‌కు అందజేసి అమ్మవారి వెండి కవచం తయారీకి వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అనిల్, యాదగిరి, నారాయణ, పూజారి గుణ, మల్లి పాల్గొన్నారు.

టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్యామ్ యాదవ్

ప్రజాశక్తి - గూడూరు రూరల్ :

గూడూరు పట్టణ సమీపంలోని మిని గురుకులం నందు నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఉత్తమ క్రీడాకారులకు నగదు, సర్టిఫికెట్లు అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండల , డివిజన్, జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు శిక్షణను నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియతి , పైడి కోటేశ్వరరావు , పంతగిరీ . భాస్కర్, కరిముల్ల ఖాన్ ,మినీ గురుకులం పిఈటి నాగురమ్మ, మినీ గురుకులం ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

నులిపురుగులను నివారించాలి: డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి-కార్వేటినగరం:

పిల్లల కడుపులో నులి పురుగులు సంక్రమిస్తే వారి ఎదుగుదల నిలిచి పోతుందని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌కేఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు గుళికలు వేశారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని అన్నారు. శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సహకారంతో జాతీయ నులిపురుగుల దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సీఎస్ లతా, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హరిబాబు, గోపికృష్ణ, సిబ్బంది మంజుల తదితరులు పాల్గొన్నారు.



మాత్రలు వేస్తున్న డాక్టర్ రవిరాజ

శాంతిపురం: జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాల విద్యార్థులకు ఆల్బెండోజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వైద్యాదికారిని డాక్టర్ ఉషారాణి, ఎంపిఏహెఈఓ వెంకటరమణ, పిహెచ్‌ఎన్ జ్యోతెమ్మ, ఎఎన్‌ఎమ్ హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని జెడ్పీ హైస్కూల్ అలాగే మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులకు నులి పురుగుల నివారణకు వైద్య సిబ్బందితో కలిసి డాక్టర్ దుర్గాదేవి ఆల్బెండజోల్ మాత్రను 5846మంది పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసులు, ధర్మేంద్ర, శైల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సోమల: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనానంతరం అందజేసి వారి చేత మాత్రలను మింగించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు బాలాజీ, విజయలక్ష్మి, సోనియా, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: నులిపురుగుల నివారణ కోసం మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వైద్యులు లోహిత్ చంగల్‌రాయులు తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను మింగించారు.

నిబంధనలు నిల్!

- మురుగు కాలువల్లో డైయింగ్ ఫ్యాక్టరీల నీళ్లు
- బోర్లు, పైపులైను నీటిలో కలుషితం
- ఆస్తమా, చర్మ వ్యాధులతో ప్రజలు సతమతం
- నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి- నారాయణవనం : ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న డైయింగ్ ఫ్యాక్టరీలు నిబంధన లు మరిచి రంగు నీళ్లను స్థానిక కాలువల్లో వదులుతున్నారు. ఈ కారణంగా పరిసరాలు కలుషితమై బోర్లు, తాగునీటి పైపు లైన్లలో రంగు నీరు కలుస్తోంది. ఆ నీటిని తాగితే చర్మవ్యాధులు వ్యాపిస్తు న్నాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు అరుణానదిలో రంగునీరు ప్రవహి స్తుండడంతో అందులో చేపలు మృత్యువాతపడుతున్నాయి. ఎలాంటి నింధనలు పాటించని డైయింగ్ ఫ్యాక్టరీలపై రెవెన్యూ, కాలుష్య నియంత్రణ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సి వుంది.

మండల కేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డైయింగ్ ఫ్యాక్టరీలు ప్రజలకు హాని కలిగిస్తున్నాయి. ప్రజలు చర్మవ్యాధులతో భయాందోళనకు గురవు తున్నారు. అరుణా నదిలోని చేపలు సైతం ఈ రంగు నీళ్ల కారణంగా మృత్యువాత పడుతున్నాయి. నారాయణవనం మేజరు పంచాయతీలోనే సుమారు 15 డైయింగ్ ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. డైయింగ్ ఫ్యాక్టరీల ద్వారా విడుదలయ్యే రసాయ పదార్థాలను దర్జాగా మురికి కాలువలో వదిలేయడంతో అవి మంచి నీటి బోరులు, పైప్ లైన్లను, బోరు బావుల్లో కలుషితమై ప్రజలకు రోగాలు తెచ్చి పెడుతున్నాయి. వాస్తవానికి డైయింగ్ ఫ్యాక్టరీలను నడిపే వ్యక్తులు రెవెన్యూ పొల్యూషన్ అధికారుల అనుమతి తప్పక తీసుకోవాల్సి వుంది. ఆ తరువాత అనుమతి తీసుకున్న డైయింగ్ ఫ్యాక్టరీ నీళ్లను ఎట్టి పరిస్థితు ల్లోనూ మురికి కాలువల్లో కలపకూడదు. ఈ నీటిని నిల్వ ఉంచడానికి పెద్ద పెద్ద గుంతలను ఏర్పాటు చేసుకోవాలి. తవ్వుకున్న గుంతల్లోనే ఈ రంగు నీళ్లను వదులుకోవాలి. అయితే ఈ నిబంధన లకు విరుద్ధంగా మురికి కాలువల్లో కలవడంతో ప్రజలు అనేక రకాల రోగులకు గురి అవుతున్నారు. ఇందులో ప్రధానంగా చర్మవ్యాధులు , ఆస్తమా వ్యాధులతో ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు.

నిద్రావస్థలో అధికారులు

ఈ డైయింగ్ ఫ్యాక్టరీలను మూసి వెయ్యాలంటూ సుమారు ఏడేళ్ల క్రితం కమ్యూనిస్ట్ నాయకులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట రెండు రోజుల పాటు నిరాహార దీక్షలు చేపట్టారు. అప్పట్లో తాత్కాలికంగా డైయింగ్ ఫ్యాక్టరీలను నిలిపివేశారు. ఆ తర్వాత మళ్లీ డైయింగ్ ఫ్యాక్టరీలు మళ్లీ కొనసాగుతున్నాయి. మురుగు కాలువల్లో వదిలే రంగు నీళ్ల చివరకు అరుణానధిలో కలుస్తోంది. అరుణా నదిలోకి ఈ రంగు నీళ్లు కలవడం వల్ల నారాయణవనంతో పాటు సముదాయం, కీళగరం, బొప్పరాజుపాలెం గ్రామ సమీపంలోని బోరు బావుల్లోనూ ఈ రంగు నీళ్లు వస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని పొల్యూషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా డైయింగ్ ఫ్యాక్టరీ యజమానులు ఇచ్చే నెలసరి కమీషన్లతో పట్టించుకోవడంలేదనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా డైయింగ్ ఫ్యాక్టరీలపై రెవెన్యూ, కాలుష్య నియంత్రణ అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

వినతులను సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్



ప్రజాశక్తి -తొట్టంబేడు: 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని తొట్టంబేడు మండల స్థాయి జగనన్నకు చెబుదాంకు వచ్చిన 45 వినతులను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి నియోజక వర్గం లోని తొట్టంబేడు మండలం ఎస్.ఎస్ ఫంక్షన్ హాలులో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి వినతులను స్వీకరించి అక్కడే ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ముంగిటకు సుపరిపాలన అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సేవలను ప్రజలకు తెలిసేలా వారికి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి, డిఎల్డిఓ ఆదిశేషారెడ్డి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపిడిఓ, తహశీల్దారు శివరామ సుబ్బయ్య, డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ గణేష్‌కు టాస్క్ ఫోర్స్ నివాళి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అన్నమయ్య జిల్లా కెవిపల్లి గుండ్రాల వారి పల్లె క్రాస్ వద్ద స్మగ్లర్ల ఘాతుకానికి బలైపోయిన కానిస్టేబుల్ గణేష్ (32)కు తిరుపతి నగర పరిధిలోని టాస్క్ ఫోర్స్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ ఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో వ్యక్తిగత రక్షణ కోసం వివిధ శాఖలతో రక్షణ చర్యలు తీసుకునేలా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఎంతో ధైర్యసహసాలతో విధులు నిర్వహించే టాస్క్ ఫోర్స్ సిబ్బంది మనో ధైర్యాన్ని దెబ్బకొట్టేలా వ్యవహరించి, కానిస్టేబుల్ గణేష్ మృతికి కారకులైన వారికి పడే శిక్ష నిజమైన ఘన నివాళి అవుతుందన్నారు. గణేష్ కుటుంబానికి అందవలసిన లబ్ధిని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు విభాగం నుండి త్వరతగతిన చేరేలా కృషి చేస్తున్నామన్నారు. టాస్క్ ఫోర్సు కార్యాలయంలోని ఒక సమావేశ మందిరానికి గణేష్ పేరును పెడుతున్నామన్నారు. టాస్క్ ఫోర్స్ డిఎస్పి చెంచుబాబు మాట్లాడుతూ పోలీసులపై స్మగ్లర్లు ఎన్నడూ ఇంతటి సాహసానికి ఒడిగట్టలేదని, విధుల్లో ఉన్న సిబ్బంది తమ వ్యక్తిగత భద్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉన్నతాధికారుల సూచనలు సలహాలను తీసుకుంటూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే ఎస్పీ స్పందించి 30 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆర్ఐ (ఏఆర్) సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి గణేశ్ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేస్తామన్నారు. గణేష్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సభలో టాస్క్ ఫోర్స్ రైల్వే కోడూరు, కడప సబ్ డివిజన్ నుండి సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, ఆర్ఐలు కృపానంద, చిరంజీవులు, ఏసీఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మురళీకృష్ణ ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విధులు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఎన్నికల విధుల సిబ్బంది తమ విధులు పారదర్శ కంగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ హెచ్చరిం చారు. నియోజక ర్గంలోని క్లస్టర్ ఆఫీసర్లు, ఎన్నికల అధికారులతో ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం లోని 294 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి గూడూ రు అర్బన్ లో 3, రూరల్ పరిధిలో 8, చిల్లకూరులో 5, కోటలో 5, వాకాడు లో 5, చిట్టమూరులో 7 చొప్పున క్లస్టర్స్‌గా విభజించామన్నారు. ఒక్కొక్క క్లస్టర్ ఆఫీసర్ కనీసం 10 నుండి 13 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించేం దుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజక వర్గ కేంద్రానికి దూరం గా ఉన్న మండలాల అధికారులు ఓటింగ్ సమయం లో ఎలాంటి ఒడిదిడుకులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల క్లస్టర్ ఆఫీసర్లగా నియమి తులైన సిబ్బం ది ఎన్నికల సమీక్ష సమావేశాలకు హాజరు కావడానికి ముందు తమ శాఖ ఉన్నతా ధికారులకు సమాచారం అందించి హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ సభ

ప్రజాశక్తి- నారాయణవనం: నారాయణవనం మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక పనుల తనిఖీ ప్రజావేదిక సభ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ వివిధ శాఖల సిబ్బందికి రూ.53,984లు రికవరీ, పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో ఉపాధి కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని కోరారు.

ఎస్వి ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ :

ఎస్ వి ఆర్ట్స్ కళాశాల తరుపున ఆరుగురు ఎన్‌సిసి క్యాడెట్లు ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్నారు. రాష్ట్ర చరిత్రలో రికార్డు అని, ఒక కాలేజీ నుంచి ఆరు గురు ఎంపిక కావడం ఒక చరిత్ర అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు రాఘవేంద్ర, తరుణ్ తేజ, హేమశ్రీ,చిట్టెస్ రావు, భరత్, లోహిత్ రిపబ్లిక్ పరేడ్ లో పాల్గొనడమే కాకుండా విశేషమైన ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించారు. వైస్ ప్రిన్సిపాల్ భాస్కరుడు, ఎన్ సి సి అధికారులు రమేష్, ఉమా మహేశ్వరి, పురుషోత్తం తదితరులు విద్యార్థులను అభినందించారు.

బడి ఈడు పిల్లలను పాఠశాలలకు పంపాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తల్లిదండ్రులు అప్పు చేసి అది తీర్చలేక అప్పుచేసిన వారి వద్ద పిల్లలను కార్మికులుగా చేరుస్తున్నారని, బడి ఈడు పిల్లలను పాఠశాలలకు పంపాలని కార్మిక శాఖ మండల అధికారి హేమాచారి పేర్కొన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవం సందర్భంగా పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లి ఇటుక బట్టీల వద్ద రాష్ట్ర న్యాయ సేవ సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికారి సంస్థ, పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, కార్మిక శాఖ అధికారి హేమాచారి అధ్యక్షతన శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. పిల్లలను బాల కార్మికులుగా చేయకూడదని వారిని బడిలో చేర్పించి మంచి చదువు చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఎవరైనా పిల్లలను బడికి పంపకుండా పనిలో చేర్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు బ్యాగులు, పుస్తకాలు, యూనిఫామ్, సామగ్రి ఇస్తున్నారని, ఎవరూ పనికి పంపకుండా బడికి పంపాలని తెలిపారు. 18 సంవత్సరాలు లోబడిన బాలలను ఇటుక బట్టీల యాజమాన్యం పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, ఇటుక బట్టి యజమానులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి -దొరవారిసత్రం: దొరవారి సత్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 8 గ్రామ సచివాలయంలోని గ్రామాల్లో శుక్రవారం 3,972 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ కళాశాలలో ప్రిన్సిపాల్ పార్వతి మాత్రలు వేశారు. ఎం జె పి కళాశాలలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ హెల్త్ ఎడ్యుకేషన్ చేసి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కాన్వెంట్స్, అంగన్వాడీ కేంద్రాల్లోని అర్హులైన పిల్లలు4048 ఉండగా 3972 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరువైజర్లు పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్ వి మైధిలి, హెచ్ ఎస్ గోపి కిరణ్ పాల్గొన్నారు.

బాలాయపల్లి : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు సిడిపీఓ సంషాద్ బేగం ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడీ సూపర్ వైజర్ రాజేశ్వరి అల్బెండ్‌జోల్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ:

మండలంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థుల చదువును గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు మార్చిలో నిర్వహించే పరీక్షల్లో సలహాలు, సూచనలు పాటించాని క్లుప్తంగా వివరించారు. వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులు 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించి వసతి గృహ అధికారులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ట్యూటర్లకు సలహాలు ఇచ్చారు అనంతరం వసతిగృహ అధికారి రామయ్యకు విద్యార్థులకు పరీక్షలు అయ్యేవరకు ఉదయం సాయంకాలం వసతి గృహంలో అందుబాటులో ఉంటూ వారికి కావలసిన వసతులు కల్పిస్తూ మంచి ఉత్తీర్ణత సాధించేందుకు వసతి గృహం అధికారి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వంటగదికి వెళ్లి వంటను పరిశీలించి శుక్రవారం వసతి గృహంలో చికెను, గోంగూర, పెరుగు పచ్చడి, గుడ్డు కూరలను పరీక్షించి వాటి నాణ్యతను రుచి చూసి వసతి గృహ సిబ్బందిని మెచ్చుకున్నారు. పిల్లలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని వసతి గృహ సిబ్బందికి ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసరు చంద్రశేఖర్ వసతి గృహ అధికారి రామయ్య, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

క్రేన్ కిందపడి వ్యక్తి మృతి



మృతి చెందిన గులాబ్

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: చిత్తూరు-తచ్చూరు హైవే నిర్మాణ పనుల్లో భాగంగా క్రేన్ కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జీడీ నెల్లూరు మండలం ముక్కళత్తూరు కండ్రిగ వద్ద జరుగుతున్న హైవే రోడ్ నిర్మాణ పనుల్లో భాగంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన గులాబ్(48)అనే వ్యక్తి హైవే నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు హైడ్రాలిక్ క్రేన్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చంద్రబాబు సీఎం కావాలని పూజలు



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు సీఎం కావాలని కోరుతూ శుక్రవారం తమిళనాడు రాష్ట్రం వేలూరు సమీపంలోని బంగారు గుడిలో టీడీపీ నాయకులు గురజాల జగన్మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించి అభివృద్ధి కోసం టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సీఎంగా చంద్రబాబు అధికారం చేపడితేనే అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో గురజాల జగన్మోహన్ దంపతులు, సీనియర్ నాయకులు గురజాల చెన్నకేశవనాయుడు పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: రవిరాజు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రజల ఆయుష్షును పెంచడానికే ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జిల్లా ఇమ్యూనిజేషన్ వైద్యాధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్కేవీబీపేట ఉన్నత పాఠశాల ఆవరణం సర్పంచ్ దివ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పాండియన్, డాక్టర్ హేమశ్రీ, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, కార్యదర్శి లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ప్రజల ఆరోగ్యం కోసమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర అన్నారు. శుక్రవారం మండలంలోని బోడబండ్ల సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ నిర్మల ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హరి, వైద్యులు లోహిత్ చంగల్‌రాయులు, శాలిని, అనిల్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న సంఘ సభ్యులు

ప్రజాశక్తి-ఐరాల: మండలంలోని నాంపల్లి గ్రామ సమాఖ్య పరిధిలో సంఘ సభ్యులు ఓటు హక్కుపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సీసీ మునరాజ, సంఘమిత్ర జిల్లా యూనియన్ లీడర్ రాజశేఖర్, సంఘమిత్ర మండల లీడర్ మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కేటాయింపు

- సీఎంకి కృతజ్ఞతలు తెలిపిన రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్



సీఎంను కలిసిన సెంథిల్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: కుప్పం నియోజకవర్గ గాండ్ల కులస్తుల సౌకర్యం కోసం విలువైన రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపు కోసం ప్రత్యేకంగా కృషి చేసిన రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్‌కు పలువురు కృతఘ్ను తలు తెలిపారు. త్వరలో కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తారని వారు తెలిపారు. సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, రెస్కో చైర్మన్ సెంథిల్ సహకారంతో సాధ్యమైందని వారు కొనియాడారు.

డిమాండ్లు మేనిఫెస్టోలో చేర్చాలి

దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేటికీ ఎస్సీ, ఎస్టీలు ఆర్థిక చైతన్యం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని దళిత సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పి. చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను, భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుండి డిగ్రీ వరకు పాఠ్యపుస్తకాల్లో ప్రవేశపెట్టాలన్నారు. సర్కారు బడిలో ఇంగ్లీష్ మీడియం తీసుకురావడం శుభపరిణామని, ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యా యులను నియమిం చాలన్నారు. ప్రజా ఆరోగ్య ఉచిత వైద్యాన్ని అందించాలన్నారు. ఇంటి స్థలాలపై ఐదు నుండి 10 లక్షల వరకు మార్కెట్ విలువ కల్పించాలని కోరారు. ప్రభుత్వ శాఖల లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యో గులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమా ండ్ చేశారు. ఈ డిమాండ్లను రాజకీయ పార్టీలు తమ మేనిఫె స్టోలో చేర్చి, ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - బాలాయపల్లి : మండలంలోని నిడిగల్లు, పిల్లలు, గొల్లపల్లి, కొత్త పాళెం,అలిమిలి,మన్నూరు,పల్లి గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను స్థానిక తహశీల్దార్ పుల్లారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 75 పోలింగ్ కేంద్రాలు ఉండయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని వస్తువులు ఉండేలా ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నామన్నారు.